1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 20 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 20 january 2025 PAGES : 8 PRICE : 5/-

## మూడింతల ప్రగతి సాధిస్తాం




- ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు
- మనుషుల విపత్తు నుంచి కాపాడటానికి ఎన్డీఆర్ఎఫ్ ముందు ఉంటుంది
- ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారని వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దు
- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు
- అమిత్ షా పని తీరును ఆదర్శంగా తీసుకోవాలి
- 2014లో ఎన్డీఆర్ఎఫ్ కార్యాలయం కోసం శంకుస్థాపన చేశాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్
- ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు: పవన్ కల్యాణ్
- ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని వెల్లడి
- మూగ జీవాల ప్రాణాలు కూడా కాపాడారని ప్రశంసలు



**విజయవాడ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవం, ఎన్ఐడీఎం దక్షిణ సంస్థ కార్యాలయం అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఇక్కడ ఒకే సమయంలో మూడు కార్యక్రమాలు నిర్వహించుకున్నామని తెలిపారు. ఏపీలో కూటమికి మంచి విజయం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ(ఆదివారం) కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ రైజింగ్ డే వేడుకలు జరిగాయి. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్‌ను ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరై ప్రారంభించారు. ఎన్డీఆర్ఎఫ్ పరికరాల గ్యాలరీని అమిత్‌షా సందర్శించారు. తిరుపతి రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను.. వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు రామ్మోహన్, బండి సంజయ్, మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎన్డీఆర్ఎఫ్ ఉంటుందని అన్నారు. మనుషుల విపత్తు నుంచి కాపాడటానికి ఎన్డీఆర్ఎఫ్ ముందు ఉంటుందని చెప్పారు. 2019 నుంచి ఏపీని ఏవిధంగా ధ్వంసం చేశారో మనమంతా చూశామని తెలిపారు. చంద్రబాబు, మోదీ జోడీల నాయకత్వంలో ఏపీ మూడింతల ప్రగతి సాధిస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు పరిపాలన దక్షతతో పని చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల్లో ఏపీకి మోదీ - మిగతా3లో



## ఏపీ బీజేపీ నేతలతో అమిత్ షా భేటీ

- తిరుమల తొక్కిసలాట ఘటన సహా పలు అంశాలపై చర్చ
- దాదాపు గంటన్నర పాటు జరిగిన సమావేశం
- హైందవ శంఖారావం సభ విజయం పట్ల అభినందనలు
- ఏపీకి కేంద్రం చేస్తున్న సాయాన్ని ప్రజలకు వివరించాలని సూచన
- అంతర్గత విభేదాలను పక్కన పెట్టి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హితవు

**అమరావతి**

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశం విజయవాడలోని నోవోటేల్‌లో ఇవాళ(ఆదివారం) జరిగింది. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు , ఎంపీలు 20 మంది నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కేడర్‌కు - మిగతా3లో

## కేంద్రం నుంచి మరింత సహకారం కోరుతున్నాం

- అమిత్ షా పనితీరు చూస్తే కొన్నిసార్లు అసూయ కలుగుతుంది
- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు
- హాజరైన అమిత్ షా, చంద్రబాబు తదితరులు
- అమిత్ షా అన్ని అంశాల్లో వినూత్నంగా ఆలోచిస్తారన్న చంద్రబాబు



**కొండపావులూరు**

కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. హోం మంత్రి అమిత్ షా సారథ్యంలో దేశంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని అన్నారు. అన్ని అంశాల్లోనూ అమిత్ షా వినూత్నంగా ఆలోచిస్తారని, ఏపీ పునర్ నిర్మాణం విషయంలోనూ కొత్తగా ఆలోచించాలని అమిత్ షా సూచించారని వెల్లడించారు. "భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి - మిగతా3లో



## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభ మేళా

- ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా మహాకుంభ మేళా
- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణం
- యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయి
- అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చింది

## ఏపీకి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ..





- హెచ్125 హెలికాప్టర్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్న 'ఎయిర్‌బస్?'
- ఇండియా 'హెచ్ 125' హెలికాప్టర్లు ఉత్పత్తి చేయాలని నిర్ణయించిన ఎయిర్‌బస్ సంస్థ
- కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిశీలన
- అనంతపురాన్ని ఎంపిక చేసుకున్నట్టు సమాచారం


**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌కు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ తరలివస్తోంది! రాష్ట్రంలో హెచ్125 హెలికాప్టర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విమానాల తయారీ సంస్థ 'ఎయిర్‌బస్' నిర్ణయించినట్టు తెలిసింది. ఫ్రాన్స్‌కు చెందిన ఈ సంస్థ భారత్‌లో హెలికాప్టర్లు తయారు చేయాలని ఇప్పటికే నిర్ణయించింది. ఇందుకోసం కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను పరిశీలిస్తోంది. ఇప్పటికే ఈ రాష్ట్రాలతో సంస్థ ప్రతినిధులు చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌ను తమకు అనువైన రాష్ట్రంగా ఎంపిక చేసుకున్నట్టు సమాచారం. కియా కార్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన అనంతపురాన్నే ఇందుకు అనువైనదిగా భావిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రభుత్వంతో చర్చలు కూడా జరిపిందని, హెలికాప్టర్ల తయారీ యూనిట్ కోసం అనువైన స్థలాన్ని కేటాయించాలంటూ జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు కూడా అందినట్టు చెప్తున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో అధికారికంగా ఇప్పటి వరకు - మిగతా3లో

## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



- పరుగులు పెట్టిన భక్తులు!
- అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కొనసాగుతున్న మహా కుంభమేళా
- గంగానది తీరం వెంట టెంట్ సిటీలో ప్రమాదం
- సిలిండర్లు పేలడంతో దగ్ధమైన గుడారాలు



## భారత్‌లో డొనాల్డ్ ట్రంప్ పర్యటన?

- మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం
- భారత్ పర్యటనపై సలహాదారులతో చర్చించిన ట్రంప్
- అమెరికా అధ్యక్ష బాధ్యతల అనంతరం భారత్‌లో
- తర్వాత చైనాలోనూ ట్రంప్ పర్యటించే అవకాశం

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 20.01.25 సోమవారం



## ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్ పై విష ప్రచారం

ఒక్క అవకాశం అంటూ విద్యుత్ వ్యవస్థ విధ్వంసం
సూర్యఘర్ పథకం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు
నాణ్యమైన విద్యుత్ సరఫరా చూసి ఓర్వలేకున్న జగన్
ఢిల్లీ స్థాయిలో తెలిసిన జగన్ విధ్వంసం
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రజల మనస్సు దోచుకున్న మంచోడు ఎమ్మెల్యే తాటిపర్తి





### జగన్న ఆడుదాం ఆంధ్రతో క్రీడలను ప్రోత్సహిస్తే....
### కూటమి ప్రభుత్వం విస్మరించింది..!
### 72 టీములతో ఏడు రోజులు క్రీడలు నిర్వహించడం ఆషామాషీ కాదు
### అది తాటిపర్తి చంద్రశేఖర్ అన్నకే సాధ్యం
### దర్శి ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 19)**

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నను వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏరికోరి యర్రగొండపాలెం నియోజకవర్గానికి పంపారు. అనతి కాలంలోనే ప్రజల మనస్సు దోచుకున్న మంచోడుగా చంద్రశేఖర్ అన్న గుర్తింపు తెచ్చుకున్నారు. చంద్రశేఖర్ అన్న గెలుపుకు యువతే కీలకంగా నిలిచారు. యువతను ప్రోత్సహించేందుకు వైసీపీ ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ కార్యక్రమంతో యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీశారు. యువతకు ఎన్నో అవకాశాలు కల్పించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత యువతను విస్మరించిందని దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ 72 టీములతో ఏడు రోజుల పాటు రెండు క్రీడా మైదానాల్లో క్రీడాకారులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన టిసిఆర్ క్రికేట్ టోర్నమెంట్ ఫైనల్స్ ముగిసిన సందర్భంగా విజేతలకు ఆదివారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఒంగోలు పార్లమెంటు పర్యవేక్షకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, దర్శి ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డితో కలిసి బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసారెడ్డి మాట్లాడుతు అతి తక్కువ కాలంలో లక్షల మంది ప్రజల మనసుదోచుకున్న మంచోడు తాటిపర్తి చంద్రశేఖరన్న అని, ఎవరైన బహుమతి నగదు ఇచ్చి తప్పుకుంటారని, కాని క్రికెట్ ప్రేమికుడు తాటపర్తి అన్ని తానై క్రీడలు నిర్వహించడం, యువతను ప్రోత్సహించే ప్రయత్నమని అభినందించారు. జగనన్న మంచోడు, పార్టీ ఆశయాలకు కట్టుబడి, జగనన్న అజెండానే తన జెండా అని నమ్మిన వ్యక్తిని యర్రగొండపాలెంకు పంపారని అన్నారు. యర్రగొండపాలెంలో నిర్వహించిన టిసిఆర్ క్రికేట్ టోర్నమెంటులో క్రీడల నిర్వహణకు స్థలం ఇవ్వకుండా టిడిపి నాయకులు అడ్డుకోవడంలో వారి కుట్ర బుద్ధి బయటపడిందని విమర్శించారు. పశ్చిమ ప్రకాశం ప్రజలకు జగనన్న అంటే అభిమానం ఎక్కువని, తాము కూడా జగనన్నను ఆదర్శంగా తీసుకున్నామని అన్నారు. యువ నాయకుడు చేవిరెడ్డి హర్షిత్‌రెడ్డి మాట్లాడుతు యర్రగొండపాలెంలో జరిగిన టిసిఆర్ క్రికేట్ టోర్నమెంట్ రాష్ట్ర వ్యాపితంగా పేరు గడించిందన్నారు. ఏడు రోజుల పాటు క్రీడలు నిర్వహించడం అంటే ఒక వ్యవస్థ త్యాగపూరితంగా పనిచేస్తేనే అని, జగనన్న సైనికులకు ఆ క్రమశిక్షణ ఉందని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా అని క్రీడా స్ఫూర్తిని నింపారని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు మానాన్నను ఆదరించారని, ప్రజలందరికి చెవిరెడ్డి కుటుంబం నుండి మద్దతు ఉంటుందని అన్నారు. ప్రేమ, ఆప్యాయతలు ఉన్న యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెవిరెడ్డి కుటుంబం తోడుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని అందించిన జగన్న పాలన రాష్ట్ర ప్రజల మదిలో సుస్థిర స్థానం పొందిందని, నేటి కూటమి ప్రభుత్వం వచ్చాక దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. సంక్రాంతి పండుగకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ తీరువల్ల పండుగ కళ తప్పిందన్నారు. యర్రగొండపాలెంలో క్రికెట్ క్రీడతో పండుగ వాతవరణం నెలకొల్పుకున్నామన్నారు. వైయస్సార్ సిపి అంటేనే ఓ నమ్మకం... ఓ భరోసా ఉందని, యువ క్రీడా కారులు క్రికేట్ టోర్నమెంటును అభినంధించడం శుభపరిణామమన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని క్రీడలు నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అడ్డుకుంటామని, కూటమి నాయకుల లూటిలను బహిర్గతం చేస్తామన్నారు. అవినీతిని ప్రశ్నించే తమ పార్టీ (తరువాయి 4లో...)



## రూ.10 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### చెక్కులు బాధిత కుటుంబాలుకు అందించిన ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 19)** మార్కాపురం నియోజకవర్గంలోని 24 మందికి రూ.10 లక్షల చెక్కులను ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసంలో సిఎం సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు రోగులకు స్వాంతన చేకూర్చుటకు సీఎం సహాయ నిధి నుండి చెక్కులు అందించడం సంతోషదాయకమని అన్నారు. చెక్కులు పొందిన వారిలో రాచకొండ రమేష్ రూ.68,300, మన్నెం వెంకట హరి రూ.31,377, మోడీ వీరమ్మ రూ.67,983, బొజ్జ వెంకటేశ్వర్‌రెడ్డి రూ.36,184, సొంగ బాల ఈశ్వరి రూ.27,348, నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి రూ.42,612, దర్శి సుబ్బులు రూ.25,655, వెంకట నందన్ రూ.25,000, పోలుదాసు తిరుపతి నాయుడు రూ.46,084, షేక్ జాకీర్ హుస్సేన్ రూ.56,847, బాసాని కాశి వెంకటరమణ రూ.69,461, గంగుల సత్యం రూ.60,000, గంగాపురం అమర్నాథ్ రూ.25,655, బోరిగొర్ల బ్రహ్మేశ్వరరావు రూ.51,310, జెట్టిబోయిన చిన్న గంగయ్య రూ.66,572, పెండెం శివరావు రూ.45,000, గుమ్మ హరి బిందు రూ.36,084, కాయకాకుల వెంకటేశ్వర్లు రూ.1,44,006, యనమల లక్ష్మి రూ.25,000, వంకేశ్వరం రమాదేవి రూ.37,897, గుంటు రమేష్ రూ.80,641, మారం రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి (తరువాయి 4లో...)

## రంకెలేయుని ఒంగోలు గిత్త

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జనవరి 19)**



ప్రకాశం పేరు చెప్పగానే గుర్తుకొచ్చేది ఒకటి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, మరొకటి జిల్లా అస్తిత్వానికి నిదర్శనంగా నిలుస్తూ వచ్చిన ఒంగోలు గిత్తలు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఎంతో మేలైన పశువుల జాతి ఇది. వేగంగా పరుగులు తీయడం, దూకుడుగా రంకెలు వేయడం, రాజసానికి మారుపేరుగా నిలుస్తుంటాయి. అటువంటి జాతి సంరక్షణ, పరిరక్షణను గత పాలకులు విస్మరించారు. పశు ఉత్పత్తి క్షేత్రానికీ నిధులివ్వక ఆవులను తిండికీ ఎండగట్టారు. మూగ జీవుల వేదనను పట్టించుకోని నాటి పాలకుల కారణంగా బక్కచిక్కి పోయాయి.

**టిడిపి హయాంలో శ్రీకారం..**

ఒంగోలు గిత్తల సంరక్షణకు జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం చదలవాడలో 2000లో అప్పడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు పశు ఉత్పత్తి క్షేత్రాన్ని ఏర్పాటు చేయించారు. 2014-19 మధ్య టిడిపి హయాంలోనే రాష్ట్రీయ గోకుల్ మిషన్ నుంచి రూ.ఆరు కోట్లు విడుదలయ్యాయి. ఆ నిధులతో పశువుల కోసం రేకుల షెడ్లు, క్షేత్రంలో రహదారులు, ఇతర నిర్మాణాలు చేపట్టారు. గోకుల్ మిషన్ నిధులతోనే కొత్తగా షెడ్లూ ఏర్పాటు చేస్తున్నారు.



**పశువుల మూతి కట్టేసిన వైసీపీ..**

2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఈ క్షేత్రాన్ని పట్టించుకున్నది లేదు. తొలి ఏడాది రూ.31 లక్షలు, ఆ తర్వాత ఏటా రూ.20 లక్షలు, ఆలోపు నిధులే కేటాయించింది. సమీకఅత దాణా కూడా లభించక పశువులు ఎముకల గూళ్లు తేలి బలహీనంగా మారాయి. నిధులు కేటాయించాలని కోరినా పట్టించుకున్న వారు లేకపోయారు. ఇక్కడి పశువుల కోసం ఖాళీ స్థలంలో నేపీయర్ తదితర గ్రాసాన్ని పెంచి పచ్చి మేతగా అందిస్తున్నారు. పోషకాహారం కోసం ప్రత్యేకంగా సమీకఅత పశు దాణా దిగుమతి చేసుకుంటున్నారు. 45 రోజులకు సుమారు 25 టన్నులు, ఏడాదికి 200 టన్నులకు పైగా దాణా అవసరం. వైసీపీ హయాంలో బడ్జెట్ తక్కువగా కేటాయించడంతో ఏటా వంద టన్నులే సరఫరా అయ్యేది. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవడంతో నీళ్లు రాక మరోవైపు పచ్చిగడ్డికీ కొరత ఏర్పడింది. ఈ పరిస్థితులతో గత రెండేళ్లుగా మూగజీవాలు ఆకలితో అలమటించాయి. (తరువాయి 4లో...)

# రంకెలేయుని ఒంగోలు గిత్త



**పరిశోధనలకు దక్కని ప్రోత్సాహం..**

చదలవాడ క్షేత్రంలో గతంలో గిరిజాతి కోడె, ఆవుల సహాయంతో కఅత్రిమ గర్భధారణ చేశారు. అలా ఏర్పడిన పిండాన్ని సరోగసీ విధానంలో ఒంగోలు నాటు ఆవు గర్భంలో ప్రవేశపెట్టగా కోడె దూడ జన్మించింది. విత్తనం నిమిత్తం నంద్యాలకు పంపించారు. పిండాలను దూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి ఆవుల్లో ప్రవేశపెట్టడం వల్ల 30 శాతం ఫలితాలే వస్తున్నాయి. ఇలాంటి పరిశోధనలు పశు క్షేత్రంలో పెంచినట్లయితే మెరుగైన ఒంగోలు జాతి ఉత్పత్తి పెంచవచ్చు. పరిశోధనల కోసం భవనం నిర్మించినా పరికరాలు, సౌకర్యాలు లేవు. ఇటు దాణా, అటు సరిపడా కూలీలు పశు పోషణ కష్టమవుతోంది.

**ఆవులకే పోషకుల ఆదరణ..**

పశు క్షేత్రంలో కఅత్రిమ గర్భధారణ పద్ధతిలో పుట్టిన కోడె దూడెలను ఎంపిక చేసిన ప్రాంతాల రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గత మూడేళ్లలో 103 దూడలను పంపిణీ చేశారు. ఎక్కువగా ఉన్న పశువులను వేలం పాట ద్వారా విక్రయిస్తారు. ఆదాయాన్ని ప్రభుత్వం ఖాతాలో జమ చేస్తారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో ప్రస్తుతం ఎద్దుల వినియోగం తగ్గింది. అందుకే కోడెలను తీసుకోవడానికి రైతులు ఆసక్తి చూపడం లేదు. ఒంగోలు జాతి ఆవులు తక్కువ పాలు ఇస్తుంటాయి. సరోగసీ విధానంలో ఉత్పత్తయిన ఆవులు ఎక్కువ ఇస్తున్నాయి.

**ఇలా చేస్తే మేలు..**

ప్రస్తుతం ఆవు నెయ్యికి డిమాండ్ పెరిగింది. పశుక్షేత్రంలో ఆవుల ఉత్పత్తి పెంచి జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులకు రాయితీపై పంపిణీ చేస్తే ఆయా వర్గాలు స్వయం ఉపాధి సాధిస్తాయి. అతివలు ఆర్థిక స్వావలంబనకు మార్గం చూపినట్లవుతుంది. ప్రపంచ స్థాయి ఒంగోలు జాతిని కాపాడినట్లవుతుంది. పశుక్షేత్రానికి ఉన్న రూ. 17 లక్షల అప్పు తీర్చడానికి, పశువుల సంరక్షణకు రూ. 30 లక్షలు కావాలని ప్రతిపాదనలు పంపామని, ప్రభుత్వం సుముఖంగా ఉందని డీడీ తెలిపారు.

# ప్రజల మనస్సు దోచుకున్న మంచోడు ఎమ్మెల్యే తాటిపర్తి



నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తన పై కూడా దోర్నాలలో కేసు నమోదు చేసారని, ప్రజలకు మంచి చేయడంలో భయపడే ప్రసక్తి లేదన్నారు. అనంతరం టిసిఆర్ క్రికెట్ టోర్నమెంటులో పాల్గొని విజయం సాధించిన విజేతలకు విన్నర్ కప్‌ను అందించి బహుమతి నగదును అందజేసారు. ఈ కార్యక్రమంలో అయిదు మండలాల కన్వీనర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర మహాసభల బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)**

భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్టు) ఉలవపాడు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఉలవపాడు లోని వరిగ చేను సంఘంలోని కమ్యూనిటీ హాల్ లో ఫిబ్రవరి 3న నెల్లూరులో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల బహిరంగ సభ గోడ పత్రికను ఆ పార్టీ ప్రాంతీయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం అనేక సమస్యల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కష్టజీవుల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య ప్రధాన కార్యదర్శిగా1964లో సిపిఎం ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రంలో అనేక సమస్యలపై రాజులేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో అక్షరాస్యత, సారా వ్యతిరేక ఉద్యమం, వ్యవసాయ కార్మిక, కార్మిక,రైతాంగ పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఎం కు ఉందన్నారు. ఇటీవల జిల్లా సమగ్రాభివృద్ధికి పాదయాత్రలు చేసిందని తెలిపారు. మతసామరస్యం కోసం ప్రజలందరినీ ఐక్యం చేసి లౌకికవాదం,సామాజిక న్యాయం కోసం కృషి చేస్తుందన్నారు. నిత్యం కష్టజీవులు, కార్మికులు,రైతులు, మహిళలు, దళితుల అభ్యున్నతి కోసం కృషి చేసే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు 47 సంవత్సరాల తర్వాత నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీలలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ప్రదర్శన, సాయంత్రం4 గంటలకు వి ఆర్ హై స్కూల్ గ్రౌండ్స్ లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభలో సిపిఎంపొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ ఎం ఏ బేబీ, కామ్రేడ్ బీవీ రాఘవులు, కామ్రేడ్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పాల్గొని ఉపన్యసిస్తారని తెలిపారు. ఈ సభకు అధిక సంఖ్యలో మన ప్రాంతం నుంచి హాజరు కావాలని కోరారు. గోడ పత్రికను ఆవిష్కరించిన వారిలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ సభ్యులు మాదాల రమణయ్య, ఎస్. డి గౌస్ బాషా, ఎస్ డి జహీర్, కత్తి సుజాత, దార్ల మాధవరావు, వై సరళ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## జిల్లా రెవిన్యూ అధికారి జె ఉదయభాస్కర్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 18)**

మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని జిల్లా రెవిన్యూ అధికారి జె. ఉదయ భాస్కరరావు అన్నారు. కలెక్టరేట్‌లో ఆధ్వర్యంలో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వీధులు, డ్రైనేజీలు, నీటి వనరులు వాటర్ ట్యాంకు లు కార్యాలయాలు, పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నార ని ఆయన అన్నారు. ఇకపై ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కలెక్టరేట్ కాంపౌండ్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది, ఖజానా కార్యాలయం సిబ్బంది, జిల్లా సహకార కార్యాలయ సిబ్బంది, డి ఆర్ డి ఏ కార్యాలయ సిబ్బంది కార్యాలయ కాంపౌండ్లో పిచ్చి మొక్కలను , చెత్త ,వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ భాస్కర్ రావు, ఏవో విజయ్ కుమార్, జిల్లా ఖజానా అధికారి గంగాద్రి, డి సి ఓ గురప్ప, సిపిఓ నరసింహులు డి ఐ పి ఆర్ ఓ సదారావు, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.10 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



రూ. 1,95,999, చట్టి నాగమ్మ రూ. 32,100, నూనె శరభారెడ్డి రూ. 75,000 వెరసి రూ. 10,32,000 ల చెక్కులను ఆయన బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్, ముల్లా రబ్బాని, ముల్లా గౌస్ బాష, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్ పై విష ప్రచారం

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 19)**

ఒక్క అవకాశం అంటూ ప్రజలను మోసం చేసి గత ఐదేళ్లు అధికారం చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టడమే కాకుండా ఎస్సీ, ఎస్టీలకు అందించే ఉచిత విద్యుత్ విషయంలోనూ విష ప్రచారం చేస్తున్నారని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. దళిత, గిరిజనుల ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు అంటూ వైసీపీ నేతలు తన సొంత పత్రికలో ప్రచారం చేయడాన్ని మంత్రి ఖండించారు. గత ఐదేళ్లు విద్యుత్ వ్యవస్థ పై కక్ష పెట్టుకున్న జగన్ దానిని విధ్వంసం చేసినా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని ఆయన తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్‌తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్‌ను ఎటువంటి అంతరాయాలూ లేకుండా కూటమి ప్రభుత్వం అందించడాన్ని చూసి సైకో జగన్ తట్టుకోలేక పోతున్నాడన్నారు. ఫీడర్ లెవల్ లోనే రైతులకు అందుతున్న నాణ్యమైన విద్యుత్‌ను జగన్ అండ్ కో, వైసీపీ బ్యాచ్ తమ అసత్య ప్రచారాలతో అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. కుప్పం నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ పథకాన్ని త్వరలోనే రాష్ట్రం అంతటా అమలు చేస్తామని ప్రకటించారు. అదే విధంగా సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర ఫలకాలను ఉచితంగానే అమర్చుతున్నామని తెలిపారు. ఎటువంటి అదనపు భారాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే సూర్య ఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుతో జగన్‌కు వచ్చిన నష్టమేంటే ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి సవాలు విసిరారు.

**జగన్ విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి**

గత ఐదేళ్ల పాలన సాక్షిగా జగన్ చేసిన విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి కూడా వెళ్లిందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. దేశంలో జరిగే అభివృద్ధి సంబంధ విప్లవాత్మకమైన మార్పులను అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందు ఉంటారని ఆయన వెల్లడించారు. అదే విధంగా ఎటువంటి మంచి పథకం పైన అయినా విషం చిమ్మి వ్యవస్థలను నాశనం చేసే విషయంలో జగన్ ముందు ఉంటాడని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జగన్ గర్వంగా చెప్పుకునే పథకం ఒక్కటైనా ఉందా అంటూ వైసీపీ నేతలను మంత్రి ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిక పథకాలైన సూర్య ఘర్, పీఎం కుసుమ్ అమలుతో విద్యుత్ వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. సూర్యఘర్ పథకంలో విద్యుత్ గృహ వినియోగదారులకు, పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు సంబంధించి వ్యవసాయ వినియోగానికి నాణ్యమైన విద్యుత్ అందడంతో పాటు మిగులు కరెంట్ ను గ్రిడ్ కు పంపి వినియోగదారులు ఆర్థికంగా వెసులుబాటు పొందే అవకాశం కూడా ఉందని వెల్లడించారు. పథకాలు పూర్తి స్థాయి అమలు తరువాత వాటి ప్రయోజనాలు మరింతగా ప్రజలకు చేరతాయని మంత్రి స్పష్టం చేశారు. అవినీతిలో కూరుకుపోయిన గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పథకాలను కూటమి ప్రభుత్వం అందిపుచ్చుకుని, ప్రజలకు లబ్ధి చేకూరేలా వాటిని అమలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ మూకలు వారి సొంత పత్రికను అడ్డం పెట్టుకుని సంక్షేమ పథకాల పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఇటువంటి విష ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని పిలుపునిచ్చారు.

# స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టిన ఎస్ఐ నరసింహారావు





**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 19)**
ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఆదివారం కంభం పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కంభం ఎస్ఐ బి నరసింహారావు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కంభం పోలీస్ స్టేషన్ ఆవరణలోని మొక్కలు, గడ్డిని తొలగించి పోలీస్ స్టేషన్ ఆవరణను శుభ్రపరచి పోలీస్ స్టేషన్ పరిసరాలు అంటే ఎలా వుండాలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 27న నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 19)**
నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ నెల 27వ తేదీ 32,33 డివిజన్‌ల నందు జరగబోవు నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు మన్నెం పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, మన్నేపల్లి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)**
మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకుడు డి. ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత వివిధ రకాల నీతి కథల పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులలో మంచి భావనలు నాలెడ్జ్ తిరుగుతుందని విద్యార్థులను తల్లిదండ్రులు గ్రంథాలయాన్ని పంపించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ పాలకుడు డి .కోటేశ్వరరావు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



# యువతలో క్రీడా స్ఫూర్తి అవసరం

## భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా రాణించాలి
## నందమూరి బసవతారకం మెమోరియల్ కమిటీ సేవలు అభినందనీయం
## నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 19)**
ప్రస్తుత తరుణంలో యువతలో క్రీడా స్ఫూర్తి అవసరమని, వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు కృషి చేస్తున్న నందమూరి బసవతారకం కమిటీ నిర్వాహకులు అభినందనీయులని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నందమూరి బసవతారకం మెమోరియల్ కమిటీ, నారాయణరెడ్డిపేట వారి ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేసి బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 38 ఏళ్లుగా నందమూరి బసవతారకం పేరుతో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. యువకులు ఉత్సాహంగా ఇటువంటి క్రీడా పోటీలలో పాల్గొనడం ద్వారా వారికి మానసికల్లాసంతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. నారాయణ విద్యా సంస్థల్లో సైతం ఈ ఏడాది నుంచి విద్యార్థులకు పలు క్రీడా పోటీలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రీడా పోటీల కమిటీ వ్యవస్థాపకులు జాన గిరిబాబు మాట్లాడుతూ నందమూరి బసవతారకం పేరుతో గత 38 సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ లను నిర్వహిస్తున్నామన్నారు . మండల స్థాయి నుండి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి నిర్వహించామని నేడు దక్షిణ భారత దేశ స్థాయిలో టోర్నమెంట్ను నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. అనంతరం విన్నర్స్‌గా నిలిచిన ఏడో మైలుకు చెందిన ఎన్ ఎస్ ఆర్ సీసీ జట్టుకు, అలాగే పున్నూరుకు చెందిన రన్నర్స్ గా నిలిచిన జట్టుకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఒకటో డివిజన్ కార్పొరేటర్ జాన నాగరాజు బాలకృష్ణ అసోసియేషన్ అధ్యక్షుడు మంచి కంటి సుధాకర్, కమిటీ సభ్యులు మునగాల రంగారావు, కోవూరు మధు, రాజగోపాల్ రెడ్డి, కిషోర్ బాబు, కే సుదర్శన్ రెడ్డి, గంగాధర్, రాజగోపాల్ రెడ్డి గ్రామ పెద్దలు క్రీడాకారులు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# హనుమారెడ్డి సేవలు మరువలేనివి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)**
ప్రకాశం జిల్లా రచయితల సంఘం పూర్వ అధ్యక్షుడు బి హనుమారెడ్డి జిల్లాకు చేసిన సాహిత్య సేవ మరువలేనిదని సంఘం అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. ఆయన 5వ వర్ధంతి సభ సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృత్తిరీత్యా క్రిమినల్ లాయర్‌గా, ప్రవృత్తి రీత్యా సాహితీవేత్తగా జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి మాట్లాడుతూ హనుమారెడ్డి జూనియర్స్ అనేక మందిని పిపిలుగా , ఏపీపీలుగా జడ్జిలుగా పదోన్నతులు పొందారని ఆయన సాహిత్యంపై అనేకమంది సాహితీవేత్తలు పిహెచ్‌డిలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్‌జాన్, ఆనందమయి సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి అన్ను విజయకుమారి, అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కళ్ళగుంట కృష్ణయ్య, అన్నమయ్య సంగీత సేవా సమితి అధ్యక్షులు ఐ.మురళీకృష్ణ, సాహితీసుధ కనిగిరి ప్రధాన కార్యదర్శి పాలూరి శివప్రసాద్, అమృతవర్షిణి అధ్యక్షులు కె.ఎస్.వి.ప్రసాద్, అధ్యాత్మిక ఉపన్యాసకులు చిలకపాటి రంగారావు, రచయితల సంఘం సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్, ఓరుగంటి ప్రసాద్, జానకిరామ్, హనుమారెడ్డి జూనియర్స్ రవి, తదితరులు పాల్గొన్నారు.


# సిఐటియు ఆఫీసులో ఐక్యతా దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా ఒంగోలు సిఐటియు ఆఫీసులో ఐక్యతా దినోత్సవం జరుగుతుంది. రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్షత వహించి సమావేశాన్ని నడిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ 1982 జనవరి 19న ,కార్మ ,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరిగింది. దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేసింది. అందులో భాగంగానే తమిళనాడు రాష్ట్రంలో అక్కడ ఉన్న ప్రభుత్వం పోలీస్ కాల్పులు జరిపింది. ఆ పోలీస్ కాల్పుల్లో ముగ్గురు అమరులైనారు. అమరులైనవారిని స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా 1982 నుంచి ఈరోజు వరకు 43వ ఐక్యత దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆరోజు ఏ విధానాలు అయితే ఉన్నాయో ఆ విధానాలు మరింత ఉధృతంగా ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు తీసుకొస్తున్న పరిస్థితి ఉంది. కార్మికులకు సంబంధించి నాలుగులేబర్ కోడ్లు తీసుకురావడం, రైతాంగానికి సంబంధించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం రైతులకు సమస్యగా మారింది. ప్రజలకు సంబంధించిన భారాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు తీసుకువచ్చి భారాలు వేస్తా ఉంది ...ఈ భారాలకు వ్యతిరేకంగా రైతు సంఘం, కౌలు రైతుసంగం ,సిఐటియు, వ్యవసాయ కార్మికు సంఘం ఈ నాలుగు సంఘాల కాకుండా కలిసి వచ్చే అన్ని సంఘాల తోటి పెద్ద ఎత్తున ఐక్యత కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో ఆంజనేయులు మాట్లాడం జరిగింది.. ఇంకా ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జై జయంతి బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, కెవిపిఎస్ ఉపాధ్యక్షులు వేసుపోగు మోజస్ ,సిఐటియు పట్టణ అధ్యక్షులు సిహెచ్ రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు ,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శియం.అయ్యపరెడ్డి ,కంకణాల వెంకటేశ్వర్లు, టి తిరుపతిరావు, తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేశారు.

# అకాల వర్షంతో రైతులు ఆందోళన



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, జనవరి 18)

సూళ్లూరుపేట నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాలకు రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలే పుండు మీద కారం చల్లినట్టుగా గిట్టుబాటు ధర లేక రైతులు ఆవేదన చెందుతున్న తరుణంలో గోరుచుట్టు పై రోకలి పోటులా ఈ వర్షం అన్నదాతలను ఆందోళన కలిగిస్తుంది. మరి ముఖ్యంగా కౌలుకు తీసుకుని కష్టపడి పండించిన రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కౌలుకు తీసుకొని పండించిన పంట చేతికొచ్చి అమ్ముకునే సమయంలో ఇలా అకాల వర్షం రావటం చాలా దారుణం. అందుకే తడిసిన పంటను సైతం ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలి నష్టపోయిన రైతులకు, కౌవులు రైతులకు నష్టపరిహారం అందించాలి . గిట్టుబాటు ధరగా బస్తాకు 2000 నుంచి 2300 ,ధర ధాన్యం మన కూటమి ప్రభుత్వం కోనుగోలు చేయించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా దీనికి స్పందించి అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించి నేరుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలవాలని ప్రతి రైతు ఆశిస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారులు స్పందించాలని కోరారు.

# రెండో రోజు అత్యంత ఘనంగా పక్షుల పండుగ పాల్గొన్న జేసీ సతీష్



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, జనవరి 18)

మండలంలోని నేలపట్టు కనుల విందు చేస్తున్న, ఫ్లెమింగో బర్డ్స్, పెలికాన్(గూడబాతు), నారాయణ పక్షులు, నీటి కాకులు, పెయింటెడ్ స్టార్క్, ముక్కు కొంగలు లాంటి అనేక పక్షి జాతులు రెండో రోజు ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ఘనంగా జరిగింది. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ వేడుకలకు ప్రకృతి, సంస్కృతి, జీవవైవిద్యాల మహొత్సవంగా జరగనున్నాయి. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఐదు ప్రాంతాలలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు,ఈ ఫెస్టివల్ ద్వారా పక్షుల అభయారణ్యం గురించి అవగాహన కల్పించడం,రాష్ట్రానికి పర్యాటకులును రప్పించడం, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుని సుదీర్ఘకాలం తర్వాత జరగనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండవ రోజు పాల్గొన్న తహసీల్దార్ శైల కుమారి, ఎస్ఐ అజయ్ కుమార్ పాల్గొన్నారు. అక్కడ జరిగిన డాన్స్ ప్రోగ్రామ్స్, అన్ని ప్రోగ్రాంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# 10 వేలు ఆర్థిక సాయం చేసిన ఆర్ఎంపి వైద్యులు

యర్రం వెంకటరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 19)

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని బుచ్చెనపాలెం గ్రామంలో మల్లెల చిన్న కోటయ్య (70) ఆదివారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రెడ్డి జేఏసీ సంఘం డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి ఆయన భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు అందించారు. ఆయన వెంట ఎస్సీ సెల్ నాయకులు మల్లెల యేబు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో చదవటం మా కిష్టం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు చదవటం మా కిష్టం కార్యక్రమం ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షణలో ఈ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. అనంతరం పిల్లలతో నీతి కథలు, మోటివేషన్ కథలు చదివించడం, కథలు చెప్పించడం జరిగింది. ఈ సంధర్బంగా ఉపగ్రంథ పాలకురాలు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని, అలాగే పుస్తకాలు చదవటం వలన మానసిక వికాసం కలుగుతుందని, చిన్నారులకు విద్యతో పాటు కొంత సమయం గ్రంథాలయంనకు వచ్చి పుస్తకాలు చదివేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉందని, పిల్లలలో పుస్తక పఠనం అలవాటు చేయాలని, పుస్తకాల పైన ఆసక్తి కల్పించాలని, పిల్లల మానసిక ఆనందం కోసం ఆదివారం రోజు చదవటం మాకిష్టం కార్యక్రమానికి పిల్లలను గ్రంథాలయానికి పంపేలా ప్రోత్సహించాలని వారి తల్లిదండ్రులను పత్రికాముఖంగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి ఇమ్మానుయేలు, యస్ అనిల్ బాబు, లక్ష్మి, పాఠకులు పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడి

**రూ.6,550 నగదు స్వాధీనం**
**పదిమంది జూదరులు అరెస్టు**



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 18)

మండలంలోని రావెళ్ళ వారి పాలెం గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ రమేష్ బాబు తన సిబ్బందితో స్థావరాలపై ఆదివారం ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడుల్లో పదిమంది జూదరులను అదుపులకు తీసుకొని వారి వద్ద ఉన్న కోళ్ళు, రూ.6,550 నగదు స్వాధీనం చేసుకున్నారు.

# జీవిత సత్యాలను చెప్పిన గొప్ప తత్వవేత్త యోగి వేమన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 18)

జీవిత సత్యాలను చెప్పిన సరళమైన పద్యాల ద్వారా వ్యవహారిక గొప్ప తత్వవేత్త యోగి వేమన అని జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయ భాస్కరరావు అన్నారు. తెలుగు భాషలో జీవిత సత్యాలను తెలిపిన గొప్ప తత్వవేత్త అని అన్నారు. ఆదివారం యోగివేమన జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యోగివేమన చిత్రపటానికి డీఆర్వో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతసాగరం మండలం చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు నిహారిక, సాయి భార్గవి, శంకర్ వేమన పద్యాలను వీనుల విందుగా ఆలపించారు. సత్యం , ధర్మం సమానత్వం, మానవతా విలువల పై ప్రత్యేక దృష్టి పెట్టి , సామాజిక సమస్యలను తమ పద్యాల ద్వారా ఎలుగెత్తి చాటిన గొప్పకవి యోగి వేమన అని డి ఆర్ ఓ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గిద్దలూరు సమస్యల పై కేంద్ర మంత్రితో చర్చించిన ఉదయ శంకర్



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 19)


కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు గిద్దలూరు టౌన్ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్. గిద్దలూరులోని పలు సమస్యలపై చర్చించి అందులో భాగంగా ముఖ్యమైన రాచర్ల గేటు రైల్వే బ్రిడ్జి గురించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. ఈ విషయం మీద స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రైల్వే కేంద్ర మంత్రికి తెలియపరుస్తానని , అదేవిధంగా ఈ బ్రిడ్జి సకాలంలో పూర్తయ్యే విధంగా చూసుకుంటానని హామీ ఇచ్చారు.

# దేవస్థానం బ్రహ్మోత్సవాలకు టెండర్ల ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 19)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు మార్చి 9 నుండి 15వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జనవరి 21వ తేదీన లైటింగ్ లైటింగ్ వివిధ రకాల పనులకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు కార్య నిర్వహణ అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



## అమిత్ షా రాజీనామా చేసి

# క్షమాపణ చెప్పాలి

### అమిత్ షా ఏపీ వస్తున్న సందర్భంగా వామ పక్షాల నిరసన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

ఏపీ పర్యటనకు వస్తున్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పర్యటనను నిరసిస్తూ సిపిఐ,సిపిఎం,సిపిఎంఎల్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తదితర పార్టీల ఆధ్వర్యంలో ఒంగోలు సాగర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు మాట్లాడుతూ అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ అవమానించిన తీరు తీవ్ర ఆక్షేపణీయమని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకపోగా ఆయనను అవమానకర రీతిలో మాట్లాడడం క్షమార్హం కాదని అన్నారు. మోడీ ప్రభుత్వం పేదల మధ్యతరగతి ప్రజల ప్రభుత్వం కాదని కార్పొరేట్ శక్తులకు వెన్నుదన్నుగా నిలిచే ప్రభుత్వమని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడి జీవన స్థితి దిగజారిందని, మతం పేరుతో దేశంలో వైషమ్యాలు రగిలిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా ఏపీకి రావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తాన్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి, జాలా అంజయ్య,కంకణాల ఆంజనేయులు,జి రమేష్, కంకణాల రమాదేవి,సిపిఐ నాయకులు ఎస్ డి సర్దార్, కే .వీరారెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ లలితకుమారి, ఎమ్మెస్ సాయి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.







# ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 19)

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ. 11,440 కోట్ల రూపాయలను కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని, 6 నెలల్లో రాష్ట్రానికి మూడు లక్షల కోట్ల సహకార అందించడం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం గర్వించదగ్గ విషయమన్నారు. మున్ముందు కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరిన్ని సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నట్లు బిజెపి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పి.వి.కృష్ణారావు తెలిపారు.



# మొక్కు తీర్చుకున్న సామంతపూడి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 19)

పొదిలి మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, లలిత కుమారి దంపతులు మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి గెలిస్తే ఆలయాల్లో మొక్కులు తీర్చుకుంటామని స్వామి వార్లకు మొక్కుకున్నారు. మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి గెలవడంతో ఆదివారం శ్రీశైలం, బ్రహ్మం గారి మఠంలను సందర్శించి అక్కడ స్వామి వార్లకు కందుల నారాయణరెడ్డి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మం గారి మఠంలో 8వ తరం వెంకటాద్రి స్వాముల వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి మొక్కును తీర్చుకున్నారు.



# గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ టూర్‌లో ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)

గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ టూర్‌లో భాగంగా ఆదివారం షిమ్లాలోని పలు ప్రాంతాలను కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఇతర కమిటీ సభ్యులు సందర్శించారు.







షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# గాండ్ల అన్నదాన సత్రం నూతన కార్యవర్గ కమిటీ ఏకగ్రీవం

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జనవరి 18)

మండలంలోని వెలిగొండ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఆదివారం అఖిల గాండ్ల అన్నదాన సత్రం నూతన కార్యవర్గ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఈ కమిటీ ఎన్నికలకు ముఖ్య అధికారులుగా తంగేళ్ల నాగభూషణం, చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, వరికుంట్ల వెంకటేశ్వర్లు, భీమవరం పిచ్చయ్య, ఎన్నికలు నిర్వహించారు. వీరిలో గౌరవ అధ్యక్షులుగా బట్టు రామారావు, బట్టు మహానంది, బల్లవరపు వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా ఆళ్ల చెరువు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా యేరువ కృష్ణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ముద్దపాటి కృష్ణయ్య, కోశాధికారిగా ఆళ్లచెరువు మోహన్‌రావు, మహిళా కార్యదర్శిగా మాద సుభద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు కుల బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. కుల బంధువులు అందరూ జిల్లా నలుమూలల నుంచి భారీగా హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేశారు.



# గుమ్మా పద్మావతికి నేషనల్ సావిత్రిబాయి పూలే అవార్డు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 19)

సావిత్రిబాయి పూలే నేషనల్ అవార్డు మార్కాపురం పట్టణంలోని కమల కాలేజీలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా పని చేస్తున్న మార్కాపురం పట్టణానికి చెందిన గుమ్మా పద్మావతికి నేషనల్ సావిత్రిబాయి పూలే అవార్డు ఆదివారం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన కేంద్రంలో ప్రవేట్ కాలేజీ అసోసియేషన్ ఎస్ఆర్ఐటిఓ సంఘం గౌరవ అధ్యక్షులు కేఎస్ లక్ష్మణరావు, సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆయర్ధ నాగయ్య చేతుల మీదుగా అవార్డును అందజేసారు.




# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 19)

కనిగిరి మండలం వాగుపల్లి పంచాయితీలో క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు అందజేయదానికి కనిగిరి జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మున్సిపల్ చైర్మన్ షేక్ గఫార్, మర్తల వెంకటేశ్వర్లు రెడ్డి కనిగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు సంగటి మహేంద్ర రెడ్డి, చిన్న ఇర్లపాడు సర్పంచ్ ముద్ద బాబు, ఎరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య , మిట్ట రమేష్ రెడ్డి, వాలంటరీ వింగ్ ప్రెసిడెంట్ కనిగిరి మండలం మడతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి 1)ములే గోవిందా రెడ్డి , వాగుపల్లి సర్పంచ్ 201,16 విన్నర్ (ఎరువారిపల్లి ), రెండో బహుమతి 2)ములే గోపాల్ రెడ్డి , వాగుపల్లి వైస్సార్సీపీ నాయకులు 15,116 విన్నర్ (వాగుపల్లి ), మూడో బహుమతి 3)వేంకటగిరి మాల్యాద్రి ,10,116 వినరు (వాగుపల్లి జూనియర్స్ ), కమిటీ నంబర్స్ వీరం రెడ్డి బాబు, వెంకటేశ్వరరావు, నాగేందర్ బాబు,భార్గవ్, ఇర్మనియా,ప్రసంగి, ఇస్వారరావు, రమేష్, సైదులు, హనుమతు, చిన్న వెంకట సుబ్బయ్య, కృష్ణారెడ్డి, వెంకటనారాయన, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# రంగనాథ స్వామిని దర్శించుకున్న టిడిపి నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి

## - వైకుంఠ ద్వార దర్శనం చివరి రోజు
## - పల్లకి సేవలో పాల్గొన్న వేమిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు సిటీ, జనవరి 18)

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో చివరి రోజు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని వైకుంఠ ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు అర్చకులు వేమి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అర్చక స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాద వినియోగాలు అందించి వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం శోభాయమానంగా జరిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి ఉత్సవమూర్తుల పల్లకి సేవ వేమిరెడ్డి పాల్గొని మొ క్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన టిసిఆర్ క్రికెట్ టోర్నమెంట్



## పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 19)

యర్రగొండపాలెం పట్టణంలోని క్రికెట్ గ్రౌండ్ మైదానం ఆవరణలో జరిగిన టిసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభించిన టిసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఎర్రగొండపాలెం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జనవరి 15న ప్రారంభమైన టిసిఆర్ క్రికెట్ టోర్నమెంట్. ఈ టోర్నమెంట్లో జిల్లా నుంచి 73జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన త్రిపురాంతకం జట్టుకు రూ.50 వేలు, మెమెంటో. ద్వితీయ స్థానంలో నిలిచిన రన్ గంజివారిపల్లి జట్టుకు రూ.35వేలు, మెమొంటో తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ 25 వేలు, నాల్గవ స్థానంలో నిలిచిన సిక్సర్స్ జట్టుకు రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు. సెమీ ఫైనల్‌లో విజయం సాధించిన హెూమ్ టీం కెప్టన్ శ్రీనివాసరెడ్డి కి రూ.50,000 వేలు చాపలమడుగు సర్పంచ్ సత్యనారాయణరెడ్డి బహుమతి ని అందజేశారు. ద్వితీయ బహుమతి రూ.30,000 వేలు గంజివారిపల్లి టీమ్‌కు యల్లారెడ్డి రోసిరెడ్డి బహుకరించారు. తృతీయ బహుమతి రూ.20 వేలు చంద్రశేఖర్ టీమ్‌కు, 4వ బహుమతి పివిఆర్ కెప్టెన్ వెంకటరెడ్డి కి రూ.5 వేలు రేగుమానిపల్లి వారు అందజేశారు. మొత్తం 71 టీంలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. పాల్గొన్న ప్రతి టీముకు షీల్డ్ అందజేశారు. ప్రతి ఒక్కరికి క్యాఫ్స్ కూడా ఇవ్వడం జరిగింది. బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ ఫీల్డర్ లుగా రూ.5 వేలు చొప్పున రవి, రఫి, వలి, విల్సన్, ఇమ్రాన్, రాజు నాయక్ లు బహుమతులు అందుకున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com